మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## జిల్లాలో భారీగా ఎస్ఐల బదిలీలు

### ఉత్తర్వులు జారీ చేసిన సీపీ శ్వేత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
జిల్లాలోని వివిధ మండలాలతో పాటు పోలీసు కమీషనరేట్‌లో పని చేస్తున్న పలువురు ఎస్ఐలను బదిలీ చేస్తూ సీపీ శ్వేత బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. భూంపల్లి ఎస్ఐ గంగరాజును దుబ్బాకకు, వై.నరేష్ గజ్వేల్ టౌన్ ఎస్ఐని మిరుదొడ్డికి, బి.పర్శరాములు విఅర్ మెదక్ జిల్లా ఎస్ఐని గజ్వేల్ టౌన్‌కు, కొముురవెల్లి ఎస్ఐ చంద్రమోహన్‌ను జగదేవాపూర్‌కు, పి.శ్రీనివాస్ విఅర్ సిద్దిపేట టూ టౌన్‌కు, కోహెడ ఎస్ఐ నరేందర్‌రెడ్డిని బెజ్జంకికి, విజయభాస్కర్ టూ టౌన్ ఎస్ఐని గౌరరాంకు, బి.బాలకృష్ణను సిఎస్‌బి సిద్దిపేటకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎ.ర ంజిత్‌రెడ్డి ఎస్ఐ సిద్దిపేట వన్ టౌన్‌కు, బి.సుభాష్‌గౌడ్‌ను చిన్నకోడూరు ఎస్ఐగా, ఎ.మోహన్‌రెడ్డిని రాజగోపాల్‌పేట ఎస్ఐగా, ఎ.భువనేశ్వర్‌రావును భూంపల్లి ఎస్ఐగా, డి.శంకర్‌ను మర్కుక్ ఎస్ఐగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పోలీసు అధికారులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి : సీపీ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల మూలంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీపీ ఎన్.శ్వేత సూచించారు. బుధవారం ఆమె మాట్లాడుతూ మరో 24 గంటల్లో భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలీసు అధికారులను 24 గంటలు అందుబాటులో ఉండేలా అప్రమత్తం చేశామన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరూ ప్రయాణాలు చేయొద్దన్నారు. వాగులు, చెరువులు, నిండుకుండలా నిండి ప్రవహిస్తున్నాయని ప్రాజెక్టుల దగ్గరికి ఎవరూ వెళ్లొదన్నారు. గ్రామాలలో సర ్పంచ్‌లతో ఎప్పటికప్పుడు వరద ఉధృతిని తెలుసుకోవాలని పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచించారు. పోలీసు అధికారులు, సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లో హెడ్ క్వార్ట్స్ వదలి వెళ్లొదన్నారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. వర్షాల వలన ఏదైనా విపత్కర సమస్య వస్తే డయల్ 100, పోలీసు కంట్రోల్ రూం నంబరుకు 8712667100 సమాచారం అందించాలన్నారు.

# జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షాలు

**పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు**
**బస్వాపూర్ వద్ద నిలిచిన రాకపోకలు**
**కూలుతున్న శిథిలమైన పెంకుటిళ్లు**
**నీట మునుగుతున్న పంట పొలాలు**
**స్తంభించి పోతున్న జనజీవనం**



బస్వాపూర్ వద్ద పొంగి పొర్లుతున్న మోయతుమ్మెద వాగు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలో గత కొద్ది రోజుల నుంచి ఎడతెరిపి లేకుండ వర్షాలు కురుస్తుండడంతో చెరువులు, కుంటలు, చెక్ డ్యాంలు నిండి పొంగిపొర్లుతున్నా యి. జిల్లాలో జూన్ 1 నుంచి జులై 26 వరకు సాధారణ వర్షపాతం 26.5 సెంటిమీటర్లు నమోదు కావాల్సి ఉండగా 48.1 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఎడతెరిపి లేకుండ కురుస్తున్న వర్షాలతో జనజీవనం స్తంభించిపోతుంది. అలాగే పంట పొలాల్లోకి వర్షం నీరు వచ్చి చేరుతుండడంతో రైతులు అందోళన చెందుతున్నారు. భారీ వర్షల మూలంగా కూరగాయల తోటలకు, పత్తి, వరి పంటలకు నష్టం జరుగుతుందని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని కూడవెల్లి వాగు సైతం ఉధృతంగా ప్రవహిస్తుంది. జిల్లాలోని కొమురవెల్లి, హుస్నాబాద్ తదితర మండలాల్లోని వివిధ గ్రామాల్లో పాత పెంకుటిళ్లు కూలిపోతున్నాయి. పాత పెంకుటిళ్లు కూలిపోతుండడంతో బాధిత కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. గత మూడు నాలుగు రోజుల నుంచి కోహెడ మండల పరిధిలోని బస్వాపూర్ వద్ద మోయతుమ్మెద వాగు బ్రిడ్జిపై పొంగిపొర్లుతుండడంతో హన్నకొండ-సిద్దిపేట రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. మోయతుమ్మెద వాగు బ్రిడ్జిపై పొంగిపొర్లుతుండడంతో అటు వైపు ఎవరూ వెళ్లకుండా స్టాపర్స్ పెట్టి పోలీసు బందో ఏర్పాటు చేశారు. మోయతుమ్మెద వాగు ప్రవహిస్తుండడంతో సిద్దిపేట నుంచి హన్మకొండ వెళ్లే వాహనాలను, బస్సులను బస్వాపూర్ నుంచి పోరెడ్డిపల్లి, లక్ష్మాపూర్ గ్రామాల మీదుగా దారిమళ్లించారు. కాగా చేర్యాల మండలం వేచరేణిలో బాలయ్య అనే వృద్దుడు చనిపోవడంతో అంత్యక్రియలు నిర్వహించడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. స్మశాన వాటికకు వెళ్లే దారిలో వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో స్మశాన వాటికకు వెళ్లే దారి లేకపోవడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వాగు నీటిని దాటి అంత్యక్రియలు నిర్వహించారు. హుస్నాబాద్‌లోని కొత్త చెరువు అలుగుపారుతుంది. మొత్తం జిల్లాలో ఓ వైపు భారీగా వర్షాలు కురుస్తుండంతో వాగులు, వంకలు అలుగులు పారుతున్నాయి. రైతులు మాత్రం వరి నాట్లు వేసే పనిలో నిమగ్నమయ్యారు. వర్షాల మూలంగా జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రెవెన్యూ, పోలీసు అధికారులు తగు ఏర్పాట్లు చేశారు. పోలీసు కమీషనరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం డయల్ 100, 8712667100 ఫోన్ చేయాలని సూచిస్తున్నారు. ఇటు రెవెన్యూ, అటు పోలీసు అధికారులు, సిబ్బంది 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే తప్ప ప్రజలు ఎవరూ బయటకు రావొద్దని అధికారులు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. మొత్తం మీద జిల్లాలో కురుస్తున్న వర్షాలతో జనజీవనం ఎక్కడి అక్కడ స్తంభించిపోతుంది.

## అలుగు పారిన దామర చెరువు

### గంగమ్మకు పూజలు నిర్వహించిన సర్పంచి

**చిన్నశంకరంపేట, జూలై 26, ప్రభాతవార్త:** గత నాలుగైదు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల పరిధి గజగట్లపల్లిలోని దామర చెరువు నిండి మత్తడి దూకుతుంది. బుధవారం సర్పంచి మీనా మత్తడి వద్ద గంగమ్మకు పూజలు నిర్వహించారు. మత్తడి వద్ద గ్రామస్తులు చేపలను పట్టారు. కార్యక్రమంలో ఉప సర్పంచి యాదగిరి, నాయకులు రవీందర్,నరేష్‌గౌడ్,సురేష్ గౌడ్ పాల్గోన్నారు.



గజగట్లపల్లిలో అలుగు పారుతున్న చెరువు



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

## మన ఊరు మన బడి పనులు రాష్ట్రానికే ఆదర్శం కావాలి

### జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవ్‌పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం కెసిఆర్ ప్రాతినిథ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో మన ఊరు మన బడి పథకంలో చేపడుతున్న పాఠశాలల అభివృద్ధి పనులు రాష్ట్రానికే అదర్శంగా నిలిచేలా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవ్‌పాటిల్ అధికారులకు సూ చించారు. జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం మన ఊరు మన బడి పథకం కింద కేటాయించిన పాఠశాలల వారిగా ఎంఇవో, ఎంపిడిఓ, ఎపివో, ఇంజనీరింగ్ అధికారులు,ఏజెన్సీలతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మన ఊరు మన బడి పనులు ఒక్క ఈజీఎస్ మినహ దాదాపు పూర్తికావాచ్చాని తెలిపారు. గజ్వేల్ అర్బన్ పరిధిలో నడుస్తున్న పాఠశాలల పనులను పర్యవేక్షణ చేస్తూ త్వరగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. పాఠశాలల రూపురేఖలు మార్చేలా సుందరీకరణ చేయాలన్నారు. పాఠశాలల్లో టెండర్ పనులు ప్రారంభం నుంచి పూర్తి అయ్యే వరకు రోజు వారిగా సమన్వయంతో పర్యవేక్షణ చేస్తూ కాంట్రాక్టర్‌తో పనులు చేయించాలని ఇంజనీరింగ్ అధికారులను అదేశించారు. నియోజకవర్గంలో సివిల్ పనుల్లో కొందరూ కాంట్రాక్టర్లు అలసత్వం వహిస్తున్నారని సరికాదని తెలిపారు. జగదేవాపూర్ మండలంలో పథకం పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. ఈజీఎస్ పనుల్లో వేగం పెంచాలన్నారు. పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. తిరిగి సమావేశం నిర్వహించేలోపు పనుల్లో వేగం పెంచి పూర్తి చేయాలన్నారు. సమావేశంలో డిఅర్డీఏ పిడి చంద్రమోహన్‌రెడ్డి, డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి, పీఅర్ ఈఈ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య, స్వచ్ఛ సిద్దిపేటే మంత్రి లక్ష్యం



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, జూలై 26, ప్రభాతవార్త :**
అరోగ్య, స్వచ్ఛ సిద్దిపేటే మంత్రి తన్నీరు హరీశ్‌రావు లక్ష్యమని మాజీ మున్సిపల్ చైర్మన్ కడవెర్గు రాజనర్సు అన్నారు. మంత్రి హరీశ్‌రావు అదేశాల మేరకు పట్టణ మున్సిపల్ పరిధిలోని 37వ వార్డులో బుధవారం వైస్ చైర్మన్ కనకరాజు, కమిషనర్ సంపత్ కుమార్, కౌన్సిలర్ సాకి బాల్‌లక్ష్మిఅనంద్‌తో కలిసి నడుస్తూ చెత్త ఏరివేత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రోడ్లపై మురికి కాల్వల్లో చెత్త చెదారం, ప్లాస్టిక్ వస్తువులను వేయొద్దన్నారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగానికి ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలన్నారు. ప్లాస్టిక్ రహిత సిద్దిపేటగా తీర్చిదిద్దుకోవడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. వార్డులో మురికి కాల్వల్లో, రోడ్లకు ఇరువైపుల పడేసిన ప్లాస్టిక్ వస్తువులను ఏరివేశారు. అలాగే తడి, పొడి చెత్త, హానికరమైన వస్తువులను వేర్వేరుగా చేసి ఇంటి ముందుకు వచ్చే మున్సిపల్ వాహనానికి అందించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం, కో-అప్షన్ సభ్యులు మేర సత్తయ్య, బిఅర్ఎస్ నాయకులు సాకి అనంద్, జక్కుల రాజు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

### సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ జయలక్ష్మీ

**కొల్చారం, జూలై26 ప్రభాతవార్త:**
ఆంగ్ల మాధ్యమంలో విద్యను బోధించేందుకు తాత్కాలిక ఉపాధ్యాయ పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల కేంద్రమైన కొల్చారంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జయలక్ష్మి తెలిపారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రిన్సిపాల్ జయలక్ష్మి మాట్లాడుతూ బాలికల పాఠశాల, కళాశాలల్లో కలిపి 4 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఇందులో జూనియర్ లెక్చరర్‌గా మ్యాస్, ఫిజిక్స్, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్, పీడీ ఫిజికల్ డైరెక్టర్ పోస్టులకు సంబంధించిన పీజీ, బీఈడీ, బిపీఈడీ అర్హత గల అభ్యర్థులు ఈ నెల 28న సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో పాఠశాలలో ఆర్పీవో భీమయ్య, ప్రిన్సిపాల్ జయలక్ష్మిలను సంప్రదించాలని కోరారు.

## అద్దంకి దయాకర్ ఇంట్లో కాంగ్రెస్ తెలంగాణ ఉద్యమకారుల సమావేశం

**మెదక్ మున్సిపాలిటీ, జూలై26 ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీలోని తెలంగాణ ఉద్యమకారుల సమావేశం హైదరాబాద్‌లోని సీనియర్ కాంగ్రెస్ నేత, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ ఇంట్లో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, గోమాస, డాక్టర్ రియాజ్ అహ్మద్, ధనలక్ష్మి, మొహమ్మద్ హాఫీజ్ మోల్సాబ్‌లు భేటీ అయ్యారు. తెలంగాణ కాంగ్రెస్‌లో ఉద్యమకారుల భవిష్యత్‌పై సుదీర్ఘంగా చర్చించారు. కాంగ్రెస్ భవిష్యత్ కోసం తమ భవిష్యత్తును ఫణంగా పెట్టిన ఉద్యమకారులను గుర్తించాలన్న ఏకైక ఎజెండాతో చర్చలు సాగాయి. ప్రస్తుతానికి కాంగ్రెస్ పార్టీకి జనంలో క్రేజ్ పెరిగిందని, దానిని ఓటు రూపంలోకి మార్చేందుకు ఏం చేయాలన్న అంశంపై కార్యాచరణ ప్రకటించాలని నిర్ణయించారు. తెలంగాణ కాంగ్రెస్ ఉద్యమకారుల అడ్‌హక్ కమిటీ చైర్మన్‌గా డాక్టర్ చెరుకు సుధాకర్‌ను ఎన్నుకున్నారు. త్వరలో తమ కార్యాచరణ ప్రకటిస్తామని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ హాఫీజ్ మీడియాకు తెలిపారు.

# మెదక్ హస్తం నేతల్లో ఆధిపత్య పోరు

**ఎన్నికల వేళ కలవని నేతల హస్తం**
**జిల్లా అధ్యక్షునికి వ్యతిరేకంగా వర్గ పోరు**
**అధ్యక్షునిది ఒక వర్గం.. మ్యాడం,**
**సుప్రభాతరావుది మరో వర్గం**
**గందరగోళంలో కార్యకర్తలు**



**సంగారెడ్డి బ్యూరో, జూలై26 ప్రభాతవార్త:** మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా తయారువుతుంది జిల్లా కాంగ్రెస్ పార్టీ తీరు. ఉమ్మడి జిల్లాలో ఏక ఛత్రాధిపత్యంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ రాను రాను నేతల తీరుతో కనుమరుగవుతుంది. కర్ణాటక ఎన్నికల అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు కొత్త ఉత్సాహంతో పని చేస్తున్నారు. కానీ జిల్లా కాంగ్రెస్‌లో మాత్రం నేతల విబేధాలు, అంతర్గత కుమ్ములాటలతో ప్రశ్నార్థకంగా మారుతుంది. జిల్లా అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి బీఆర్ఎస్ పార్టీకి కోవర్టుగా పని చేస్తూ పార్టీ ప్రతిష్టను దిగజారుస్తున్నారంటూ ద్వితీయ శ్రేణి నాయకులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. అంతేకాకుండా ఇటీవల జరిగిన పార్టీ పదవుల కేటాయింపుల్లోనూ తిరుపతిరెడ్డి ఏకపక్షంగా వ్యవహరించారంటూ ఏకంగా గాంధీ భవన్ వద్ద ఆందోళన నిర్వహించారు. మెదక్ నియోజకవర్గంలో పటిష్టమైన ఓటు బ్యాంకును కాంగ్రెస్ పార్టీ కలిగి ఉంది. నేతలు సమన్వయంతో పనిచేస్తే ఈ ఎన్నికల్లో మెదక్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని, కానీ గ్రూపు విబేధాలతో ఆ దిశగా కృషి చేయకుండా పార్టీ ప్రతిష్టను దిగజార్చడమే కాకుండా కార్యకర్తల్లోనూ గందరగోళాన్ని సృష్టిస్తున్నారు.

**ఎన్నికల వేళ కలవని నేతల హస్తం**

ఏ పార్టీలో అయినా అంతర్గత విభేదాలు, గ్రూపు రాజకీయాలు ఉండటం సర్వ సాధారణమే. కానీ ఎన్నికల సమయంలో మాత్రం అందరూ కలిసికట్టుగా కృషి చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుంది. నియోజకవర్గంలో ఎన్నికల వేడి మొదలైనప్పటికీ ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ అధికార పార్టీ వైఫల్యాలను ఎండగట్టడంలోనూ విఫమవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లోనూ నేతల హస్తం కలవకపోవడంతో కార్యకర్తలు, పార్టీ అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ హైకమాండ్ పిలుపునిచ్చే కార్యక్రమాల్లోనూ స్థానిక సమస్యల తీరుపైనా నేతలు ఎవరికి వారు కార్యక్రమాలు నిర్వహిస్తూ వారి బలహీనతను చాటుకుంటున్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు మొదటి నుండి ఏకపక్షంగా వ్యవహరించడమే కాకుండా కొంతమందికి మాత్రమే ప్రోత్సహిస్తూ సీనియర్లను పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఇదే క్రమంలో పార్టీ టిక్కెట్ ఆశిస్తూ ఎప్పటి నుంచో వ్యక్తిగత కార్యక్రమాలు నిర్వహిస్తున్న టీపీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ, సెక్రటరీ సుప్రభాతరావులు అధ్యక్షునిపై తిరుగుబాటు జెండా ఎగురవేస్తూ వారికి వారే కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూంల ఇండ్ల మధ్యలో వర్షపు నీరు చేరి స్థానికులక రాకపోకలకు అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని సమస్యను ఎత్తిచూపడంలోనూ ఈ వర్గాలు వేరు వేరుగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడమే ఇందుకు తార్కాణం. టీపీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ, కార్యదర్శి సుప్రభాతరావులు అధ్యక్షునికి వ్యతిరేక వర్గంగా ఏర్పడి నియోజకరవర్గంలోని అన్ని మండలాల్లో కార్యకర్తలను ఏర్పాటు చేసుకొని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులను చక్కదిద్దాల్సిన అధ్యక్షుడు సైతం మరికొంత మంది నేతలతో కలిసి తన వర్గాన్ని ఏర్పాటు చేసుకొని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అధిష్టానం ఎవరికి టిక్కెట్ కేటాయించినా అందరూ కలిసి పని చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ బాధ్యత ఉన్న నేతల తీరే వర్గాలను పోషిస్తున్నట్లుగా ఉండటంపై కాంగ్రెస్ వర్గాలు అసహనం వ్యక్తం చేస్తున్నాయి.అంతేకాకుంగా గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి నియోజకవర్గంలో ప్రాతినిథ్యం వహించిన మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి తిరిగి ఇటీవల సొంత గూటికి చేరుకున్నారు. శశి చేరికతో వర్గ పోరు పెరుగుతుందని భావించినప్పటికీ ఆయన ప్రస్తుతం మౌనంగానే ఉంటున్నారు. ఏది ఏమైనా కలిసి పనిచేస్తే మంచి ఫలితం వస్తుందని ఆశిస్తున్న కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానుల్లో పార్టీ అధ్యక్షులు, నేతల తీరు ఆందోళన కలిగిస్తుంది. ఎన్నికల సమయం కావడంతో పార్టీ ఇచ్చే పిలుపు మేరకు నిర్వహించే కార్యక్రమాల్లో ఏ వర్గం ద్వారా పాల్గొనాలో తేల్చుకోలేక కార్యకర్తలు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. రాజకీయ పార్టీల్లో వర్గ పోరు సహజమే అయినప్పటికీ అందరినీ సమన్వయం చేస్తూ పార్టీ అభివృద్ధికి దోహదపడాల్సిన జిల్లా పార్టీ అధ్యక్షుడు వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలకు తావిస్తోంది. ఇకనైనా హైక మాండ్ దృష్టి సారించి నియోజకవర్గంలో పార్టీకి పూర్వ వైభవం లభించేలా నేతలను సమన్వయం చేసి ముందుకు పోయేలా చూడాలని కార్యకర్తలు కోరుతున్నారు.



డబుల్ బెడ్‌రూం ఇళ్ల మధ్యలో చేరిన నీటిని వేరు వేరుగా పరిశీలిస్తున్న ఇరు వర్గాల కాంగ్రెస్ నాయకులు



రాష్ట్ర గురుకుల కార్యదర్శి నవీన్ నికోలస్‌ను కలిసిన ఎఐటిఎఫ్ నాయకులు

## నవీన్ నికోలస్‌ను కలిసిన ఎఐటిఎఫ్ నాయకులు

**జహీరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర గురుకులాల కార్యదర్శిగా నియమితులైన నవీన్ నికోలస్‌ను బుధవారం ఎఐటిఎఫ్ నాయకులు మర్యాద పూర్వకంగా కలుసుకుని పుల బొకేను అందించారు. రాష్ట్రంలోని పలు గురు కుల పాఠశాలల్లో విద్యను అందుకుంటున్న విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎఐటిఎ నాయకులు నవీనన నికోలస్ దృష్టికి తీసుకుపోయారు. ఇదిలా ఉండగా సోషల్ వెల్ఫేర్ శాఖ అధనపు డైరెక్టర్ హనుమంతు నాయక్, గిరిజన శాఖ కార్యదర్శి సర్వేశ్వరరెడ్డిలను కలిసి సామాజిక అంశాలపై చర్చించినట్లు ఎఐటిఎఫ్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు వెంకన్న తెలిపారు. కార్య క్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రాఘవన్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వినయ్ పవార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సురేష్, అఖిలేష్ జాదవ్, యువజన నాయకులు గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రైతు సదస్సును జయవంతం చేయాలి

### -రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి



కాంగ్రెస్ నాయకులకు సూచనలు చేస్తున్న రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి

**జహీరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** ఈ నెల 31వ తారీఖున పట్టణ శివారులోని పస్తాపూర్ గ్రామంలోని ఎస్‌వి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే రైతు సదస్సును జయప్రదం చేయాలని కాంగ్రెస్ నాయకులకు రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి సూచించారు. బుధవారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన కార్యక్రమ సన్నాహక సమావేశంలో అన్వేష్‌రెడ్డి మాట్లాడుతూ కార్యక్రమం విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి సల్పాలన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కండెం నర్సింలు, న్యాల్‌కల్, జహీరాబాద్, కోహీర్ మండలాల పార్టీ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, నరసంహారరెడ్డి, రామలింగారెడ్డి, నాయకులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, ఝరాసంగం జడ్పీటిసి సభ్యులు వినీలా నరేష్, మొగుడంపల్లి ఎంపిపి అధ్యక్షులు ప్రియాంక గుండారెడ్డి, నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, బి గోపాల్, హర్షత్ పటేల్, మైనోద్దిన్ పటేల్, ఇమాన్ పటేల్, భీమయన, మల్లికార్జున్, పి నాగిశెట్టి, చంద్రశేఖర్‌రెడ్డి, ఖాజా మియా, ఉదయ్ శంకర్ పాటిల్, నరేష్‌గౌడ్, అక్బర్ హుస్సేన్, జెమిలోద్దిన్, నాయిం అహ్మద్, వజహత్ ఉల్లానీ, శంకర్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ వైపే అందరి చూపు..

**ఎమ్మెల్యేకు చతుర్ముక పోటీ తప్పదు**
**టికెట్ రేసులో బిసీలు సైతం సిద్ధం**
**గడిచిన 40 యేండ్లుగా రెడ్డిలే ఏలిక**



**కౌడిపల్లి/నర్సాపూర్, జూలై 26, ప్రభాతవార్త:**
ఉమ్మడి రాష్ట్రం నుండి నేటి తెలంగాణ రాష్ట్రంలోనే మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజక వర్గంకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అందరి చూపు ఇక్కడే ఉంటుందని, ఎమ్మెల్యే పోటీల్లో చతుర్ముక పోటీతో పాటు రెబ్బల్స్ స్వత ంత్ర ్య అభ్యర్థులుగా మరో ముగ్గురు పోటీలో నిలబడే విధంగా ఉంటుందని పలువురు మేధావులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. గడిచిన 40 యేండ్ల నుండి నర్సాపూర్ నియోజక వర్గంను రెడ్డి వర్గానికి చెందిన నాయకులు ప్రభుత్వ, ప్రతిపక్ష పాలనలో కొనసాగిన చరిత్ర ఉంది. ముఖ్యంగా నర్సాపూర్‌ను చిలుముల, వాకిటా వంశసస్థులు మాత్రమే ఎమ్మెల్యే పోటీల్లో నిలబడి విజయాలను సాధించి, ఎమ్మెల్యే నుండి మంత్రి స్థాయి వరకు పదవులు అనుభవించిన దాఖలు ఉన్నాయి. కానీ నేడు నర్సాపూర్ నియోజక వర్గంలో అన్ని వర్గాల వారు అవకాశం వస్తే తప్పకుండా ఎమ్మెల్యే బరిలో నిలబడి తీరుతామని ధీమ వ్యక్తం చేస్తున్నారు. భారతీయ జనతా పార్టీ నుండి నర్సాపూర్ మున్సిపాల్ చైర్మెన్ ఎర్రగొల్ల మురళియాదవ్ టికెట్ ఆశిస్తున్నట్లు తెలిసిందే గత మూడు సార్లు బిఆర్ఎస్ నుండి టికెట్ ఆశించి భంగపాటుకు గురై, ఆ పార్టీలో బిసిలకు ప్రాధాన్యత లేదని బిజెపి తీర్థం పుచ్చుకున్న విషయం విధితమే. అతనికి నియోజక వర్గంలోని యాదవ్ సంఘాలు, బలహీన వర్గాల వారు, మైనార్టీ నాయకులు సైతం మద్దతూ ఉన్నట్లు సమాచారం. మురళి యాదవ్ గతంలో రెండు సార్లు సర్పంచ్‌గా, ఐదు సంవత్సరాలు ఉమ్మడి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా, నేడు మున్సిపాల్ చైర్మెన్‌గా ఉన్నారు. అంతే కాకుండా తన భార్య ఉమ్మడి జిల్లా జేడ్పి చైర్మెన్‌గా పదవి బాధ్యతలు చేపట్టించి, పలు అభివృద్ధి పనులు చేసిన వ ్యక్తి మురళి యాదవ్. బిజెపి నుండి మరో ఇద్దరు సైతం పోటీలో ఉండవచ్చని పలువురు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. సింగాయిపల్లి గోపి గత 15 సంవత్సరాలుగా బిజెపి గోడుగు కిందే ఉండి పార్టీ శ్రేయస్సుకై ఎన్నో పనులుచేసినట్లు తెలియవచ్చింది. మాజీ మంత్రి, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నర్సాపూర్, లేదా గజ్వేల్ నుండి పోటీలో దిగబోతున్నట్లు బహాట్టంగానే ప్రచారం జరుగుతున్నందని చెప్పవచ్చును. కాంగ్రెస్ నుండి బిసి వర్గం నుండి ఎన్నో యేండ్లుగా నిరీక్షణ చేస్తున్న రెడ్డిపల్లి ఆంజనేయులు ఈసారి తప్పకుండా తనకు టికెట్ ఖరారు చేయాలని గట్టి పట్టు మీద ఉన్నాడు. పైగా ఇతనికి రైతులు, కార్యకర్తల అండదండలతో పాటు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం పలు శాఖల అధికారులు, సిబ్బంది మనస్సులో మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి, ఇతనికి అధిష్టానంలో పెద్ద మనుషులు కూడమద్దతు పల్కుతున్నట్లు తెలిసింది. కాగా రెడ్డి వర్గం నుండి ఇద్దరు పోటీల్లో తనకే టికెట్ ఖరారు చేస్తుందని డబ్బ కొట్టుకుంటున ్నట్లు విశ్వనీయ సమాచారం అందులో ముందుగా చెప్పపడే వ్యక్తి మాసాయిపేట ఆవుల రాజిరెడ్డి పేరు ఇతను పలు సామాజిక, సంఘ సేవలు చేసి ప్రజల మనస్సును దోచుకున్నవాడు.

గాలి అనిల్ కుమార్ గతంలో మెదక్ ఎంపి అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో ఉండి ఆర్థికంగా చాల చతికిలపడిన, ఈసారి నర్సాపూర్ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఖరారు చేస్తే ఆదే పార్టీ నుండి ద్విముఖ పోటీ ఏర్పాడటంలో సందేహం లేదు సుమా!. బిఆర్ఎస్ నుండి బిసి అభ్యర్థి కాక రెడ్డి వర్గంకు ఆధిష్టానం టికెట్ల ఖరారు చేస్తే తప్పకుండా ఈపార్టీలో సైతం ద్విముఖ పోటీ ఉండవచ్చును. తెదేపా నుండి ఒక్కొక్కరికి టికెట్ ఖరారు చేయగలరు అదే మన నర్సాపూర్ మాజీ సర్పంచ్ వెంకట రమణా రావును. ఏదిఏమైనా ఈ సారి బిసి నాయకులు ఎమ్మెల్యే పదవికి పోటీలో ఉంటామని ముక్తకంఠంగా చెప్పడం అంతా ఆశా మాసి కాదు సుమా..! ఈ సారి నర్సాపూర్ కంచుకోట తిరిగి చిలుముల వంశంకా, లేదా బిజి జేండా మన ఎమ్మె ల్యే క్వాటర్‌పై బిసి జేండా ఏగురవేయగానికి అందరం కలసి కష్టపడి గెలుపించి తీరుతామని వారు ఎంతో ధీమ వ్యక్తం చేస్తున్నారు.

## ఎమ్మెల్సీ కవితకు వినతిపత్రం

**మెదక్ అర్బన్, జూలై26 ప్రభాతవార్త:** పూసల కులాన్ని ఎంబీసీలో చేర్చడానికి సహకరించాలని కోరుతూ రాష్ట్ర శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవితను బుధవారం వారి నివాసంలో కలిసి వనతిపత్రం అందజేసినట్లు రాష్ట్ర పూసల సంఘం కోశాధికారి మధుసూదన్ తెలిపారు. పూసల కులాన్ని ఎంబీసీలో చేర్చడానికి ముఖ్యమంత్రికి సిఫారసు చేయవసిందిగా కోరినట్లుగా తెలిపారు. ఈ విషయం పట్ల ఎమ్మెల్సీ కవిత సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.



తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న ఆర్‌డిఓ కొమ్మురయ్య

## తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్‌డిఓ

**నాగల్‌గిద్ద, జులై 26, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాగల్‌గిద్దలోని తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఆర్డీఓ కొమ్మురయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యలయంలోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కొమ్మురయ్య మాట్లాడుతూ రెవిన్యూ పరమైన సమస్యలు ఉంటే అధికారులు తన దృష్టికి తేవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిషన్, డిప్యూటీ తహసీల్దార్ శివరం క్రిష్ణ, ఆర్‌ఐ హన్మంత్‌రెడ్డి, సిబ్బంది క్రిష్ణ, శంకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఈ నెల 31న ప్రభుత్వాసుపత్రిలో చెట్ల వేలం

**జోగిపేట, జులై 26, ప్రభాతవార్త:** జోగిపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న చెట్ల తొలగింపునకు ఈ నెల 31న ఆసుపత్రి ఆవరణలో వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేశ్ తెలిపారు. బుధవారంనాడు పాత్రికేయులతో మాట్లాడుతూ ఆసుపత్రి ఆవరణలో ఏడు వేప చెట్లు, ఒక కానుగ చెట్టు ఉందని తెలిపారు. ఇవి ప్రస్తుతం ప్రమాదకరంగా మారాయని, ఎప్పుడు కూలిపడతాయోనన్న పరిస్థితిలో ఉన్నాయని, అందుకోసం వీటిని తొలగించాలని నిర్ణయంచామన్నారు. ఈమేరకు అటవీశాఖ అధికారుల అనుమతికూడా తీసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఈ నెల 31న ఆసుపత్రి ఆవరణలో బహిరంగవేలం నిర్వహిస్తామని, ఆసక్తి ఉన్నవారు తమ కార్యాలయంలో నేరుగా లేదా 9908560906 నెంబరుకు సంప్రదించాలన్నారు.

## పెద్ద చెరువును పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



అందోలు చెరువును పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ తిరుపతి

**జోగిపేట, జులై26,ప్రభాతవార్త:** అందోలు పెద్ద చెరువు పూర్తిగా నిండినందున లోతట్టు ప్రాంతాలవారికి ఎలాంట ఇబ్బందులు కలగకుండా ఉండేందుకుగాను తీసుకోవాల్సిన చర్యల నిమిత్తం మున్సిపల్ కమీషనర్ తిరుపతి, ఛైర్మెన్ గూడెం మల్లయ్య, ఇరిగేషన ఎఇ మజర్‌లు చెరువును పరిశీలించారు. చెరువు తూములను పరిశీలించటంతోపాటు ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలకోసం ఇరిగేషన్ అధికారులతో చర్చించినట్లు వారు తెలిపారు.

## సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోండి

**-అధికారులను ఆదేశించిన కార్పొరేటర్ పుష్పనగేష్**



సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచనలు చేస్తున్న కార్పోరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, జులై 26, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ విద్యుత్ కార్యాలయంలో రోడ్డులో రోడ్డుకు అడ్డంగా విద్యుత్ స్థంభాలు ఉండటంతో ప్రయాణానికి పాట్లు పడుతున్నామని ప్రజల విన్నపం మేరకు బుధవారం రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ సమస్యను పరిశీలించి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు పక్కలో అడ్డంగా ఉన్న విద్యుత్ స్థంభాలను తొలగించడంతో పాటు వర్షాలకు విరిగిపోయి, వంగి పోయిన చెట్లను, చెట్ల కొమ్మలను త్వరంఆ తొలగించి ప్రయాణానికి ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో విద్యుత్ ఏఈ సంజీవ రావు, ప్రశాంత్, స్థానిక ప్రజలు ఉన్నారు.

## సఫాయి కార్మికుడిగా ఢిల్లీ వసంత్

**రాంనగర్‌లో మురుగుకాల్వల పరిశుభ్రం**

**జహీరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని బిఆర్ఎస్ నేత ఢిల్లీ వసంత్ అన్నారు. పట్టణంలోని రాం నగర్, గాంధీ నగర్ కాలనీలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును ఆదర్శకంగా తీసుకుని రెండవ రోజు పట్టణంలోని మురుగు కాల్వలను పరిశుభ్రం చేస్తూ సఫాయి కార్మికుడిగా సేవలు అందించాడు. ఈ సందర్భంగా ఆయా కాలనీ ల్లో ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బరూర్ దత్తాత్రి ముదిరాజ్, మధినం శివ ప్రసాద్, దినేష్ ముదిరాజ్, కృపవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

### జెడ్పీటీసీ రమేష్‌గౌడ్‌ను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

**వెల్దుర్తి, జూలై26 ప్రభాతవార్త:** స్థానిక జెడ్పీటీసీ రమేష్‌గౌడ్‌కు వైరల్ ఫీవర్ రావడతో కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా బుధవారం చికిత్స పొందుతున్న జెడ్పీటీసీ రమేష్‌గౌడ్‌ను మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, నాయకులు కృష్ణాగౌడ్, నరేందర్‌రెడ్డి, శివ్వంపేట ఎంపీపీ హరికృష్ణ తదితరులు పరామర్శించారు.

## తక్కల్లపల్లిలో ఈవిఎంలపై అవగాహన కార్యక్రమం

**యాచారం, జూలై 26 ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ఈవిఎంలపై అవగాహన కోసం ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు తక్కల్లపల్లి సర్పంచ్ కంబాలపల్లి సంతోష రమేష్ తెలిపారు. బుధవా రం మండల పరిధిలోని తక్కలపల్లి గ్రామంలో సర్పంచ్, ఆర్ఐ వెన్నెల ఆధ్వ ర్యంలో ఈవిఎంలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంతోష రమేష్ మాట్లాడుతూ ఎన్నికలు సమీపంలో ఉండడం వలన గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లు ఓటు వేసే విధానంపై ఈవిఎంలపై అవగాహన కార్య క్రమం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి అవగాహన పొందారని భవిష్యత్‌లో మరింత అవగాహన కల్పిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అశోక్, సూర్యం, మద నాపురం లిఖిత, చంద్రయ్య, గోరిక బుచ్చయ్య, జల లింగం, దొరికే తరుణ్, సచిన్, వెంకటేష్, పంబలి నారయ్య పాల్గొన్నారు.

## ప్రజలు, రైతులంతా అప్రమత్తంగా ఉండాలి

**యాచారం, జూలై 26 ప్రభాతవార్త**

రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు, రైతులంతా విద్యుత్ విషయంలో అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్‌కో ఏఈ సందీప్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంట్లో, పొలాలు, తోటల వద్ద మోటార్లు ఆన్ చేసే సమయంలో చేతులు తడి లేకుండా చూసుకో వాలన్నారు. తడి లేని ప్లాస్టిక్ వస్తువులను వినియోగిస్తూ మోటార్లు, లైట్లు ఆన్, ఆఫ్ చేయాలని, మోటార్లు, స్టార్టర్లు తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

### పెహ్లా జైసీ బాత్ నహీ పాట విడుదల చేయనున్న రాయల్‌స్టాగ్ బూమ్ బాక్స్

వయాకామ్ 18 సహకారంతో బాలీవుడ్ మెలోడీని హిప్-గల్లితో సమ్మిళితం చేస్తూ పూర్తి సరికొత్త జోనర్‌కు శ్రీకారం చుడుతూ చేపట్టిన మొట్టమొదటి సంగీత ప్రయోగం రాయల్‌స్టాగ్‌బూమ్ బాక్స్. సంగీతం అనేది అన్ని వయస్సుల వారిలో భావోద్వేగాలను రేకెత్తిసు ంది. లివింగ్‌ఇట్ లార్జ్ స్ఫూర్తిని అందిపుచ్చుకుని మణిపాల్, భువనేశ్వర్, ఇండోర్ డెహ్రాడూన్‌లోని వేలది సంగీత ప్రియులను తనదైన ప్రత్యేక అనుభూతి ద్వారా ఆకటుకున్న రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ నాలుగు ఒరిజినల్ మ్యూజిక్ వీడియోలతో తదిపరి దశలోకి ప్రవేశించ నుంది.

# ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి రెడ్లకు క్షమాపణ చెప్పాలి

**రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి పాండురంగారెడ్డి**

**సదాశివపేట, జులై 26, ప్రభాతవార్త:** తన రాజకీయ లబ్ధికోసం పేద రెడ్లకు నష్టం జరిగేలా రెడ్డ జనాభా కేవలం 5 శాతం ఉన్నారని అవగాహన లేకుండా రెడ్లను తగ్గించే విధంగా మాట్లాడిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వెంటనే రెడ్డి జాతికి క్షమాపణ చెప్పాలని రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి దోనూరు పాండురంగారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటలో పేర్కొన్న కథనం ప్రకారం...5 శాతం రెడ్లకు 10 శాతం రిజర్వేషన్లు ఇస్తున్నారని ఈడబ్ల్యూయస్ రిజర్వే షన్లపై కనీస అవగాహన లేకుండా జీవన్‌రెడ్డి మాట్లా డటం సరికాదని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం 2019లో



విలేఖరులతో మాట్లాడుతున్న రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి పాండురంగారెడ్డి

దేశ వ్యాప్తంగా అగ్రవర్ణ పేదలకు రిజర్వే షన్లు అందని ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు విద్య, ఉద్యోగాలలో అవకాశాలు కలిపించాలనే ఉద్దేశంతో ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పార్లమెంట్‌లో చట్టం చేసే అమలు చేస్తున్నానన్నారు. దేశవ్యాప్తంగా 25 శాతం వరకు ఓసి జనాభా ఉందని తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా ఓసి జనాభా 19 శాతం వరకు ఉం టుందన్నారు. కేంద్రంలోని ఏ ప్రభుత్వాలు నేటి వరకు ముస్లింలకు ఓబిసి జాబితాలో చేర్చలేదన్నారు. జీవన్‌రెడ్డి ఆడిన మాటలను వెంటనే ఉపసంహరించుకుని, బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పల్వట్ల విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర యువత ఉపాధ్యక్షులు గౌరెడ్డి మనోజ్‌రెడ్డి, పట్టణ రెడ్డి పరివార్ అధ్యక్షులు పీర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, గోవింద్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం

**ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ అధికారి డి.కీర్తిక్రిష్ణ**

**జోగిపేట, జులై26,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఆయిల్‌ఫామ్ సాగుకు అనుమతి ఇచ్చిందని, దీనిని ప్రోత్సహించేందుకు ఈ పంట పెంపకాన్ని ప్రోత్సహిస్తూ పలు నిర్ణయాలు తీసుకుందని ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ అధికారి డి.కీర్తిక్రిష్ణ తెలిపారు. బుధవారంనాడు జోగిపేట మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ సాగుకి, అంతరపంటలకి, బిందు సేద్యానిక రాయితీని ఇస్తుందన్నారు. ఆయిల్‌ఫామ్ సాగు చేయాలనుకున్న రైతులు కావాల్సిన ప్రతులు సమర్పించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. అంతేకాకుండా ఉపాధి హామీ పథకాన్ని పండ్ల తోటల పెంపకానికి అనుసంధానించిందన్నారు. ఈ పథకం కింద పండ్ల తోటలను పెంచినవారికి నాలుగు సంవత్సరాలపాటు రాయితీ ఇస్తుందన్నారు. అయిదెకరాలలోపు అనువైన భూమి ఉండి, జాబ్ కార్డు కలిగిఉన్న ఎస్సీ,ఎస్టీ సన్నకారు రైతులు ఈ పథకాలు పొందడానికి అర్హులని ఆమె తెలపారు. ఈ పథకాలు పొందేందుకు ఈ నెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపిడివో సత్యనారాయణ, ఎంపిపి బాలయ్య, ఏవో విజయరత్న పాల్గొన్నారు.

## కార్గిల్ అమరవీరుల త్యాగం మరువలేం



అమరవీరుల స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న బిఆర్ఎస్ నేత ఢిల్లీ వసంత్

**జహీరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా బుధవారం పట్టణ శివారులోని బీదర్ చౌరస్తా వద్ద అమరవీరుల సంస్మరణ స్థూపం వద్ద బిఆర్ఎస్ నేత ఢిల్లీ వసంత్ మాజీ సైనికులతో కలిసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఢిల్లీ వసంత్ మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో భారత దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టిన అమరజవానుల వీరత్వం మరిచిపోలేనిదన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్మీ, నాయకులు నిర్వనయ్య, బి గోపాల్, న్యాయవాది కొండాపురం నర్సింలు, బరూర్ దత్తాత్రి ముదిరాజ్, సిద్దు రావణ్, వెంకట్, పలింకర్ సంతోష్, కృష్ణ, శ్రీనివాస్, వినోద్, దినేష్, కృపవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

### రాయిపల్లిలో ఘనంగా కార్గిల్ దివస్



రాయిపల్లిలో కార్గిల్ విజయ్ దివస్ జరుపుకుంటున్న దృశ్యం

**మనూర్, జులై 26, ప్రభాతవార్త:** మండలంలోని రాయిపల్లి గ్రామంలో ఎస్‌బిఐ ఫౌండేషన్, భవిష్య భారత్ ఆధ్వర్యంలో బుధవారం కార్గిల్ విజయ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్గిల్ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఉచిత శిక్షణ కొరకు రెండవ బ్యాచ్ కొరకు ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఆర్మీ సైనికులు, నారాయణఖేడ్ సిఐ రామకృష్ణారెడ్డి, మనూర్ ఎంపిడిఓ శాజీలోద్దిన్, ఎస్ఐ అబ్రయ్య, జిల్లా యువజన సంఘాల నేత కూనా వేణుగోపాల్, విశ్రాంత సైనిక సంక్షేమ అధ్యక్షులు లక్ష్మి నారాయణ, సర్పంచ్ రాంచందర్, ట్రైనర్ బస్వరాజ్, భవిష్య భారత్ సిబ్బంద, ఉచిత శిక్షణ పొందుతున్న అభ్యర్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సాహు మహారాజ్‌కు ఘన నివాళులు



సాహు మహారాజ్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న సిద్దు రావణ్

**జహీరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహు మహారాజ్ రిజర్వేషన్లను ప్రకటించిన రోజును బుధవారం పట్టణంలో బిఎస్‌పి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సాహు మహారాజ్ చిత్ర పటానికి బిఎస్‌పి అసెంబ్లి ఇంచార్జి సిద్దు రావణ్ పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిద్దు రావణ్ మాట్లాడుతూ బహుజనులు వెనుకబడటాన్ని గమనించి మొదటి సారిగా రిజర్వేషన్లను ప్రకటించిన మహానుబావుడు సాహు మహారాజ్ అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఝరాసంగం మండలానికి చెందిన యువకులు బహుజన్ సమాజ్ పార్టీలోచేరినట్లు సిద్దు రావణ్ ప్రకటించారు. కార్యక్రమంలో నాయకులు బాబురావు, రాజు, ప్రదీప్, యాదగిరి, మోజస్, బన్నీ, అరుణ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరికలు



మంత్రి హరీష్‌రావు సమక్షంలో పార్టీలో చేరిన కాంగ్రెస్, ఆరెకటిక నాయకులు

**జహీరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులపై కాంగ్రెస్ నాయకులు, ఆరెకటికె ప్రతినిధులు ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరినట్లు పార్టీ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో కారెక్కిన కాంగ్రెస్, ఆరెకటికె ప్రతినిధులకు మంత్రి హరీష్‌రావు పార్టీ ఖండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, నాయకులు గుండప్ప, ఉమాకాంత్ పాటిల్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



భవనాలను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ దృశ్యం

## శిథిలావస్థ భవనాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

**సదాశివపేట, జులై 26, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిరుపయోగంగా ఉన్న శిథిలావస్థలో ఉన్న భవనాలను సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పోరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ కూలిపోయే దిశలో ఉన్న భవనాల్లో నివాసం ఉండకూడదని ప్రజలకు సూచించారు. వర్షాలకు దెబ్బతిన్న ఇండ్ల మరమ్మత్తులకు ప్రభుత్వం చేయుత అందిస్తుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, మున్సిపల్ కమీషనర్ కృష్ణారెడ్డి, కౌన్సిలర్‌లు, నాయకులు పిల్లోడి విశ్వనాథం, చైదరి ప్రకాష్, విద్యాసాగర్‌రెడ్డి, ఇంద్రమోహన్‌గౌడ్, గుండు రవి, చీల మల్లన్న, పిల్లి గుండ్ల వీరేశం, ముబీన్ నాసిర్, సమీ, శ్రీశైలం, సత్యంగౌడ్, ప్రదీప్, జైన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



ఓటు నమోదుపై బిఎల్వోలకు శిక్షణ సమావేశం దృశ్యం

**సిర్గాపూర్, జులై 26 ప్రభాతవార్త:** రాబోయే జనరల్ ఎన్నికల నిమిత్తమైన 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని చైతన్యపరిచ్చి ఓటరు నమోదు చేయడంలో బిఎల్ఓల పాత్ర ఎంతో ముఖ్యమైందని మాస్టర్ సూపర్‌వైజర్ ఉప్పరి వినయ్‌కుమార్ సాగర్ తెలిపారు. మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని ఎంపీడీఓ సమావేశ మందిరంలో తహశీల్దార్ జబ్బర్ ఆధ్వర్యంలో బిఎల్ఓలకు ఓటర్ నమోదుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరునమోదులో తప్పులు లేకుండా చూడాలని అన్నారు. బిఎల్ఓలు తమ విధులను బాధ్యత యూతంగా నిర్వహించాలని ఫామ్ 6 ద్వారా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేయించాలని సూచించారు.

## బెహతర్ భారత్ భునియాద్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు



బెహతర్ భారత్ భునియాద్ కార్యక్రమంలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ నాయకులు

**మెదక్ మున్సిపాలిటీ, జూలై26 ప్రభాతవార్త:**

బెంగళూరులో ఆల్ ఇండియా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బెహతర్ భారత్ భునియద్ సదస్సును మూడు రోజులప ఆటు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ప్రతినిధులు పాల్గొంటున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపులో యువజన కాంగ్రెస్ బూత్ స్థాయిలో కీలకంగా పని చేయడం జరిగింది. అదే విధానాన్ని దేశంలో అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని నిర్ణయించారు. బూత్ స్థాయిలో యువజన కాంగ్రెస్ ద్వారా నేరుగా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పథకాలను చేరవేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయన్నారు. మొదటి రోజు ఈ సదస్సుకు వక్తలుగా కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, పీసీసీ అధ్యక్షులు డికె. శివకుమార్, రాజస్థాన్ పీసీసీ అధ్యక్షులు సంచిన్ ఫైలెట్ పాల్గొని శ్రేణులకు దిశా నిర్ధేశం చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి ఆధ్వర్యంలో బయల్దేరగా, మెదక్ జిల్లా నుండి యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, అసెంబ్లీ అధ్యక్షులు రమేష్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమ్ రాథోడ్ కుమార్, నర్సాపూర్ అసెంబ్లీ అధ్యక్షుల రియాజ్, ఉదయ్, లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయదారుని అరెస్టు



ఎండు గంజాయి నిందితుడిని పట్టుకున్న అబ్కారి సీఐ జయసుధ,సిబ్బంది

**చిన్నశంకరంపేట,జులై 26, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం ఖాజాపూర్‌లో ఎండు గంజాయిని విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు రామాయంపేట ఆబ్కారి సిఐ జయసుధ బుధవారం తెలిపారు. ఒరిస్సా రాష్ట్రం జగన్నాథ్‌పూర్ గ్రామానికి చెందిన సమీర్ బోయ స్థానికంగా ఉన్న ఓ పరిశ్రమలో కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు గత కొన్ని రోజులుగా అతను ఎండు గంజాయిని అమ్ముతున్నాడని తమ దృష్టికి రాగా దాడులు చేసి పట్టుకున్నట్లు ఆమె తెలిపారు. అతని వద్ద 124 గ్రాముల ఎండు గంజాయి ప్యాకెట్లు దొరికాయని ఆమె తెలిపింది. నిందితుడిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు సిఐ జయసుధ తెలిపారు. పరిశ్రమలలో అక్రమంగా ప్రభుత్వం నిషేదించిన గుట్కాలను,గంజాయిని క్రయ,విక్రయాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. రాష్ట్రం కాని రాష్ట్రం ఇక్కడ మత్తు పదార్థాలు విక్రయించి జైలుపాలైతే మిమ్మల్ని నమ్ముకొని ఉన్న కుటుంబ సభ్యుల పరిస్థితి ఎంటని ఆలోచించాలని ఆమె సూచించారు. అబ్కారి శాఖ ఎస్ఐ విజయ సిద్దార్థ, సిబ్బంది పాల్గొన్నారు.

### మైనార్టీ బంధు పేరుతో కెసిఆర్ మరో మోసం: మహ్మద్ గౌస్

**యాచారం, జులై 26 ప్రభాతవార్త** సంక్షేమ పథకాలు అంటూ ప్రజలను మోసం చేస్తున్న కెసిఆర్ మరోసారి ముస్లిం మైనార్టీ బంధు అంటూ ఏదో చెప్పేస్తే నమ్ముతారని మోసం చేస్తున్నాడని, కెసిఆ ర్ మాటలను ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరని మైనార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ గౌస్ తెలిపారు.



తారా కళాశాలలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు

## తారా ప్రభుత్వ కళాశాలలో హరితహారం

**8 వందల మొక్కలు నాటిన విద్యార్థులు**

**సంగారెడ్డి టౌన్, జులై 26, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి చెట్టుగా పెరిగే వరకు సంరక్షించుకుంటే పర్యవరణాన్ని పరిరక్షించుకోవచ్చని జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని తారా ప్రభుత్వ కళాశాల (ఎ) ప్రిన్సిపల్ డాక్టర్ రత్న ప్రసాద్ అన్నారు. బుధవారం ఎన్ఎస్ఎస్ యూనిట్, ఎన్‌సిసి, ఆర్థశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో హరిత హారం కార్యక్రమాన్ని పురష్కరించుకుని మున్సిపల్ కమీషనర్ ఎ సుజాతా సహకారంతో 8వందల మొక్కలను విద్యార్థులు నాటినట్లు పేర్కొన్నారు. చెట్ల పెంపకంతో కలిగే ప్రయోజనాలపై ప్రిన్సిపాల్ వివరించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుకునేందుకు విధిగా చెట్ల పెంపకం అవసరమన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వెంకటేశం, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సిద్దులు, అధ్యాపకులు దేవెందర్, రాజేష్, రమణ, నాన్ టీచింగన సిబ్బంది రమేష్, క్రిష్ణ, రాజ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్‌సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

## ఈ రోడ్డుపై ప్రయాణం ఎలా సారూ?

**-రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని ప్రజల వినతి**



చేర్యాలకు వెళ్లే రోడ్డు గుంతల మయంగా మారిన దృశ్యం

**కంది, జులై 26, ప్రభాతవార్త:** పాలకులు, అధికారులు మారుతున్నా పరిస్థితులు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉంటున్నాయి. నిత్యం విద్యను అందుకునేందుకు విద్యార్థులు, వ్యాపారాలు, ఉద్యోగాలు చేసుకునే వారు ఈ రోడ్డు గుండానే ప్రయా ణించాల్సి ఉంటున్నా రోడ్డుకు మరమ్మత్తులు చేయాలన్న ఆలోచన రాకపోడం విడ్డూరంగా ఉంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మండలంలోని ఇంద్రకరణ్ గ్రామం నుంచి చేర్యాలకు వెళ్లే రోడ్డు అధ్వాన స్థితికి చేరుకుంది. ప్రభుత్వ పాఠశాల ముందు రోడ్డు పాడయినా పాలకులకు, అధికారులకు పట్టకపోవడం విస్మయాన్ని కల్గిస్తోంది. వర్షాలు కురిసన సమయాల్లో గోతుల్లో నీరు నిల్చుని ఉండటంతో వాహన చోదకులు ప్రయాణానికి పడుతున్న పాట్లు చెప్పనలవిగా ఉన్నాయి. సంబంధిత అధికారులు, పాలకుల వెంటనే స్పందించి రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఆయా గ్రామాల ప్రజలు వినతి చేస్తున్నారు.

## చిన్నారి అక్షర మృతికి సర్కార్‌దే బాధ్యత

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి**



బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

**వెల్దుర్తి, జూలై26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అందుగులపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో గల పెద్దమ్మగడ్డ తండాకు చెందిన చిన్నారి అక్షరకు కడుపునొప్పి రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లడానికి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో సరైన సమయంలో చికిత్స అందక మృతి చెందిందని, అక్షర మృతికి ప్రభుత్వానిదే బాధ్యత అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. బుధవారం బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేండ్లు గడుస్తున్నప్పటికీ తాండాల్లో మౌలిక వసతులు లేకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారం నుండి వర్షాలు పడటంతో రోడ్డు మొత్తం గుంతలమయం కావడంతో ద్విచక్ర వాహనంపై వెళ్లేందుకు సైతం సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, అందుకు ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. ప్రభుత్వం తండాలకు సీసీ రోడ్లు వేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ తండా వాసుల జీవితాల్లో ఇంకు వెలుగులు నిండలేదని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. తండాల్లో రోడ్లను బాగు చేసే బాధ్యత మేము తీసుకుంటామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెపుతారన్నారు. అనంతరం మండలంలోని దామరాంచకు చెందిన సుజాత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే ఎం. జలాల్‌పూర్ తండాకు చెందిన తౌర్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామ ర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, మల్లేష్, అన్వేష, ఎంపీటీసీ భాస్కర్‌గౌడ్, మాజీ సర్పంచి గోప్య, కొడిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధన్‌సింగ్, కృష్ణారెడ్డి, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ శ్రీనివాస్, శేఖర్‌గౌడ్, యాదాగౌడ్, అంజయ్య, సత్తయ్య, ధన్య, చందర్, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

## నందివనపర్తిలో పందుల బెడద

**- ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

**యాచారం, జూలై 26 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో పందుల బెడదతో గ్రామస్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామంలో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. వర్షాకాలం సందర్భంగా గ్రామంలోని పరిసరాలన్నింటిని పందులు చిందర వంద ర చేయడంతో అపరిశుభ్ర వాతావరణానికి దారి తీస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిసరాలన్నీ అపరిశుభ్రంగా తయారవడంతో సీజనల్ వ్యా ధులు, విషజ్వరాలు ప్రజలే ప్రమాదం పొంచి ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా ఎంత చెప్పినా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు గట్టిగానే వినిపిస్తున్నాయి. పందుల వలన మెదడువాపు, విష జ్వరాలతో పాటు పలు ప్రమాదకర వ్యాధులు సంభవించే అవకాశం ఉన్నందున గ్రామ పంచాయితీ పాలకులు, అధికారులు స్పందించి పం దుల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### సరికొత్త ప్రచారాన్ని ప్రారంభించిన బంబుల్

భారతదేశంలో మొట్టమొదటి మహిళా డేటింగ్ మరియు సోషల్ నెట్‌వర్కింగ్‌యాప్‌గా పేరుతెచ్చు కుంది బంబుల్. ఇప్పటికే ఎంతో మంది మహిళల ఆదరా భిమానాలను అందుకున్న బంబుల్.. ఇప్పుడు యాక్టర్ ఆదిత్యరాయ్ కపూర్‌తో ఒక గ్లోబల్ క్యాంపెయిన్‌ని మొదలు పెట్టారు. భారతదేశంలో సింగిల్‌గా ఉండే వారువారి డేటింగ్‌నిర్ణయాలలో ప్రధాన అంశంగా దయపై ఎక్కువదృష్టి కేంద్రీకరించారు. అనే భావనతో ఈ క్యాంపెయిన్‌ని బంబుల్ రూపొందించింది.